
తెలుగు డిజిటల్ దినపత్రిక
సిరి
...People Voice | www.siridaily.com
శనివారం, జులై 19, 2025 | సంపుటి-1 సంచిక-219 పేజీలు- 13
The Largest Readers Local Digital Daily




## ఆధిపత్యం జోరు..

# సమన్యాయం బేజారు!

## మెదక్ గులాబీ పార్టీలో ఇద్దరు నేతల ఆధిపత్యం

- నియోజకవర్గంలో ఎవరికి వారే యమునా తీరే
- అధ్యక్ష హోదాలో పద్మారెడ్డి.. కార్యకర్తల బలంతో కంఠారెడ్డి
- సమన్యాయం లేక ఇద్దరు నేతల పోటాపోటీ
- అయోమయానికి గురవుతున్న కార్యకర్తలు
- స్థానిక ఎన్నికలపై ప్రభావం పడనుందా ?
- కంఠారెడ్డి వైపు యువత చూపు
- సమన్యాయం చేయాలని అధిష్టానం ఆలోచన
- కంఠారెడ్డికి ఇచ్చిన వాగ్దానం నెరవేరేనా ?

వివరాలు 3 లో

మెదక్ నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి బీఆర్ఎస్) పార్టీ ఒకే ఒరలో రెండు కత్తుల సహవాసం చేస్తోందా అంటే అవుననే సమాధానం వస్తుంది.. ఈ నియోజకవర్గంలో ఆధిపత్యపోరు సైతం కొనసాగుతోంది. ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా కార్యకర్తలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. అధిష్టానం పిలునిచ్చే కార్యక్రమాలకు మాత్రమే కలిసికట్టుగా ఉంటున్నప్పటికీ నియోజకవర్గంలో తమ మాటే చెల్లుబాటు అయ్యేందుకు ఎవరి పంథాలో వారు ప్రయత్నిస్తున్నారు. అయితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే విధానం కొనసాగితే గ్రూపు రాజకీయాలకు ఆజ్యం పోసినట్లవుతుందని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)



## మార్పులకు అనుగుణంగా జర్నలిజం

- రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి
- వార్తలు ప్రజల్ని ప్రభావితం చేస్తాయి
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

4



## బడులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

- మా హయాంలో పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దినం
- సిద్దిపేట జిల్లాను పదిలో ఫస్ట్ గా నిలిపాము
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

4



## మున్సిపల్ కమిషనర్లు వార్డుల్లో తిరగాలి

- ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా చూడాలి
- వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాల డ్రైనేజీలు గుర్తించి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి
- 100 శాతం ప్రాపర్టీ టాక్స్ వసూలు చేయాలి : సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య

8



## బీసీ నేతని సీఎం చేయాలి

### డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే తెలంగాణ అభివృద్ధి

- బీసీలపై ప్రేమ ఉంటే సీఎం రాజీనామా చేయాలి
- తెలంగాణలో ఆగిన ప్రభుత్వ పరిపాలన..
- దేశాన్ని దోచుకున్న పార్టీ కాంగ్రెస్
- బిసి కమిషన్ తెచ్చింది బిజెపి
- కేంద్రం ఇస్తున్న నిధుల గూర్చి నోరు విప్పాలి
- 2028 లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు

2



## టీపీసీసీ చీఫ్‌కు మతి భ్రమించింది

- మైనంపల్లి హనుమంతరావు ఉడత ఊపులకు భయపడే వారు ఎవ్వరూ లేరు
- ఇన్‌చార్జి మంత్రి వివేక్ జిల్లాకు ఏం చేస్తారో చెప్పలేదు
- మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి


2

# బీసీ నేతని సీఎం చేయాలి



## డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే తెలంగాణ అభివృద్ధి

- బీసీలపై ప్రేమ ఉంటే సీఎం రాజీనామా చేయాలి
- తెలంగాణలో ఆగిన ప్రభుత్వ పరిపాలన..
- దేశాన్ని దోచుకున్న పార్టీ కాంగ్రెస్
- బిసి కమిషన్ తెచ్చింది బిజెపి
- కేంద్రం ఇస్తున్న నిధుల గూర్చి నోరు విప్పాలి
- 2028 లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు



**మెదక్ టౌన్, జులై 18, (సిరి న్యూస్)** నూతనంగా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రామచంద్ర రావు మొట్టమొదటి సారి గా మెదక్ జిల్లా వస్తున్న క్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మంబోజి పల్లి నుండి మెదక్ జిల్లా కేంద్రంలోని సాయి బాలాజీ గార్డెన్స్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మెదక్ జిల్లా కార్య కర్తల సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు మాట్లాడుతూ తెలంగాణ లో 40 లక్షల సభ్యత్వం ఉన్న పార్టీ బీజేపీ అన్నారు. విమర్శలు చేసే పక్క పార్టీ నేతలు గత పదేళ్ల లో కేంద్రం ఇచ్చిన నిధుల గురించి ఎందుకు చెప్పారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పరిపాలన పక్కన పెట్టిందని అన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధి గురించి పార్లమెంట్ లో తన గళాన్ని వినిపిస్తున్న ఏకైక వ్యక్తి ఎంపీ రఘునందన్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేంద్రం నిధుల తోనే నేషనల్ హైవే, రైలు లైన్స్ నిర్మించడం జరుగుతుందనీ, ఈ విషయం ఎప్పుడూ కూడా ప్రభుత్వ పెద్దలు చెప్పలేదని అన్నారు. బీసీ రిజర్వేషన్ పై చిత్తశుద్ధి ఉంటే సీఎం రేవంత్ రాజీనామా చేసి బీసీ నీ సీఎం చేయాలని అన్నారు. కాంగ్రెస్ కేంద్రంలో ఉన్నప్పుడు దేశం వ్యాప్తంగా అవినీతి కి పాల్ప డిందనీ ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 % రిజర్వేషన్స్ లో 10% ముస్లింలకు ఇస్తే బీసీలకు నష్టం జరుగుతుం దనీ, మిమ్మల్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించే బాధ్యత మాది అన్నారు. 2028 లో తెలంగాణ లో బీజేపీ నీ అధికారంలోకి తీసుకునే రావడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారాని, దీనికి మీరు చేయాల్సిన కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్ళండమే పేర్కొన్నారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ కోసం నేను పని చేస్తా అన్నారు. మెదక్ ఎంపీ గా రఘునం దన్ రావు ఎలా గెలుస్తాడో చూస్తా అని చెప్పిన వారికి ఎన్నికల్లో ఓటు ద్వారా సరైన సమాధానం చెప్పమని అన్నారు. త్వరలో మెదక్, నర్సాపూర్ 4 వరుసల రోడ్డు నిర్మించి తీరుతాం అన్నారు. ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపె ట్టిన పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిం చాలి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ మనోధైర్యం మిమ్మల్ని గెలిపిస్తుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, కరణం పరిణీత, సంగప్ప, కామారెడ్డి జిల్లా ప్రభారి, మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, జనగామ జిల్లా ప్రభారి నంద రెడ్డి, జిల్లా ఇంచార్జీ రాగి రాములు, సుభాష్ చంద్ర గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి లు శ్రీనివాస్, ఎమ్ఎల్ఎన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కాలదేవి మధు, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, మండల అధ్యక్షురాలు బెండ వీణ, ఓబీసీ మోర్చా నాయకులు నిర్మల, బీజేపీ నాయకులు బక్కావారి శివ, నల్లాల విజయ్ కుమార్, రంజిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ చీఫ్‌కు మతి భ్రమించింది

- మైనంపల్లి హనుమంతరావు ఉడత ఊపులకు భయపడే వారు ఎవ్వరూ లేరు
- ఇన్‌చార్జి మంత్రి వివేక్ జిల్లాకు ఏం చేస్తారో చెప్పలేదు
- మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

## ప్రజలు కాంగ్రెస్ నేతలు చెప్పే మాటల నమ్మరు

మెదక్ టౌన్, జులై 18, (సిరి న్యూస్) : టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మతి భ్రమించి మాట్లాడుతున్నా డని, మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మాదేవేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రక టనలో తెలపారు. ఈ సందర్భంగా మాట్లాడుతు.. కేసీఆర్ ,హరీష్ రావు లపై టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యల్లో ఆవగింజత్తైనా నిజాలు లేవు, కేసీఆర్ తెలంగాణ తేకపోతే నీకు పీసీసీ అధ్యక్షు డుని పదవి ఎక్కడిది అని ప్రశ్నిచారు. ఉమ్మడి రాష్ట్రం ఉంటె మీరు జన్మలో పీసీసీ అధ్యక్షుడువి అయ్యేవాడివా. రేవంత్ మెప్పు కోసం నీ స్థాయిని దిగజార్చుకుని బజారు భాష మాట్లాడుతున్నారని అన్నారు. ప్రత్యక్ష ఎన్నికల్లో ఎన్నడూ గెలవని మీరు ప్రజలకు సంబంధం లేని విషయాలు మాట్లాడుతున్నారు. కేసీఆర్ హరీష్ రావులను తిట్టడం లో ఉన్న శ్రద్ధ, రైతులకు యూరియా అందించడం లో చూపించండి. సింగూర్ నుండి సాగు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోండి. 19 నెలల్లోనే 2 లక్షల కోట్ల అప్పు తెచ్చి పదేళ్లలో ఎఫ్ ఆర్ బి ఎం పరిమితి కి లోబడి నాలుగు లక్షల 20 వేల కోట్ల అప్పు తెచ్చిన కేసీఆర్ ని తప్పుబట్ట రాదన్నారు. ఏడాది లో 2 లక్షల ఉద్యోగాల ఉద్యోగాలు ఇస్తామని ప్రియాంక తో యూత్ డిక్లరేషన్ విడుదల చేయించి మరీ 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. ఆరవై వేల ఉద్యోగాలు ఇచ్చామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. వాటిలో 50 వేలు కేసీఆర్ హయం లో ఇచ్చిన నోటిఫికెషన్ లే, నెలకు పది వేల కోట్ల అప్పు తెస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ డబ్బులను ఎక్కడకు మళ్లిస్తుందో మహేష్ కుమార్ గౌడ్ చెప్పాలి. కేసీఆర్ అప్పు తెచ్చి అభివృద్ధి ,సంక్షేమాల్లో తెలంగాణ ను దేశంలో అగ్రగామిగా నిలిపారన్నారు. ప్రజాదర్బార్ పెట్టి రోజూ ప్రజలను కలుస్తానన్న రేవంత్ కోతల పై మహేష్ మాట్లాడాలి. అప్పుల కోసం అడ్డదా రులు తొక్కుతూ ప్రజలకు మీరే భారంగా మారారు. స్థానిక ఎన్నికల్లో మీరు ఎన్ని ప్రలోభాలు పెట్టినా హస్తం గుర్తుకు ఓటేసేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు. మెదక్ జిల్లా కేంద్రంగా మారినా,మెడికల్ కాలేజీ వచ్చినా ,ఘనపురం ఆయకట్ట సమర్థం పెంచడం, చెక్ డ్యామ్ ల నిర్మాణం కేసీఆర్ ఘనతే. అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ నేతలకు లేదన్నారు. బనక చర్ల పై తప్పు చేసి ఇంకా బొంకితే నమ్మడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరని తెలిపారు. ఆరవై వేల



ఉద్యోగాలు ఇచ్చామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ప్రతిపక్షం కాదు అనే సోయి కూడా లేదు. కాంగ్రెస్ ప్రభు త్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగూర్ నుండి సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# సత్య సాయి సేవా సమితి సేవలు అభినందనీయం

**పటాన్ చెరు, జూలై 18, (సిరి న్యూస్):** శ్రీ సత్య సాయిబాబా సేవాసమితి ఆధ్వర్యంలో సమాజ అభివృద్ధికి చేపడుతున్న సేవా కార్యక్ర మాలు అభినందనీయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటా న్చెరువు పట్టణంలోని శాంతినగర్ కాలనీలో గల సత్య సాయి బాబా మందిరంలో గురు పూర్ణిమ పురస్కరించుకొని వంద రోజులపాటు నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా నిర్వ హించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో శుక్రవారం ఎమ్మెల్యే జీఎంఆర్ పాల్గొన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాల అభివృద్ధికి సత్య సాయి బాబా చేసిన సేవలు ప్రపంచవ్యాప్తంగా పేరు పొందాయని తెలిపారు. పటాన్చెరులో సత్యసాయి బాబా మందిరం నిర్మాణానికి సైతం గతంలో తాను సంపూర్ణ సహకారం అందించి నట్టు గుర్తు చేశారు. గురు పూర్ణిమ ముగింపు ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 3 వేల మంది భక్తులను పుట్టపర్తి సత్యసాయి బాబా ఆశ్రమానికి తీసుకెళ్లేందుకు 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, రామి రెడ్డి, గిరి, భక్తులు పాల్గొన్నారు.



# ఆధిపత్యం జోరు..

# సమన్వాయం బేజారు!

## మెదక్ గులాబీ పార్టీలో ఇద్దరు నేతల ఆధిపత్యం

- నియోజకవర్గంలో ఎవరికి వారే యమునా తీరే
- అధ్యక్ష హోదాలో పద్మారెడ్డి.. కార్యకర్తల బలంతో కంఠారెడ్డి
- సమన్వాయం లేక ఇద్దరు నేతల పోటాపోటీ
- అయోమయానికి గురవుతున్న కార్యకర్తలు
- స్థానిక ఎన్నికలపై ప్రభావం పడనుందా ?
- కంఠారెడ్డి వైపు యువత చూపు
- సమన్వాయం చేయాలని అధిష్టానం ఆలోచన
- కంఠారెడ్డికి ఇచ్చిన వాగ్ధానం నెరవేరేనా ?

**మెదక్ నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఒకే ఒరలో రెండు కత్తుల సహవాసం చేస్తోందా అంటే అవుననే సమాధానం వస్తుంది.. ఈ నియోజకవర్గంలో ఆధిపత్యపోరు సైతం కొనసాగుతోంది. ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా కార్యకర్తలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. అధిష్టానం పిలునిచ్చే కార్యక్రమాలకు మాత్రమే కలిసికట్టుగా ఉంటున్నప్పటికీ నియోజకవర్గంలో తమ మాటే చెల్లుబాటు అయ్యేందుకు ఎవరి పంథాలో వారు ప్రయత్నిస్తున్నారు. అయితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే విధానం కొనసాగితే గ్రూపు రాజకీయాలకు ఆజ్యం పోసినట్లవుతుందని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.**

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

మెదక్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలిగా మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి కొనసాగుతున్న విషయం తెలిసిందే. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్టు ఆశించి భంగపడి బీఆర్ఎస్‌లో చేరిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి బీఆర్ఎస్ గెలుపుకోసం భారీగానే కృషి చేశారు. అయినప్పటికీ స్వల్ప మెజార్టీతో పద్మారెడ్డి ఓటమి చెంది కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు గెలుపొందారు. అప్పటి నుండి పార్టీలో కలిసి మెలిసి కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ కొంత ఆధిపత్య పోరు కొనసాగుతుం దనేది వాస్తవం. ఇటీవలిగా ఇది మరింత పెరిగిందని కార్యకర్తలు చెబుతున్నారు. నియోజకవర్గంలో తన ఆధిపత్యం కొనసాగేలా పద్మాదేవేందర్‌రెడ్డి పావులు కదుపుతుండగా తన గుర్తింపు ఎక్కడా తేడా రాకుండా ఉండేందుకు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సైతం నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ఎవరైనా కార్యకర్త చనిపోతే తనవర్గం వాడైతే పద్మాదేవేందర్‌రెడ్డి వెళ్ళి పరామర్శించడం చేస్తుండగా, మరోవైపు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పరామర్శలు చేయడమే కాకుండా ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తున్నారు. దీంతో నియోజకవర్గంలో కంఠారెడ్డికి అన్ని పార్టీల నుండి మద్దతు లభిస్తోంది. అయితే ఒకరు వెళ్ళిన కార్యకర్త ఇంటికి మరో నేత వెళ్ళడం లేదు. పార్టీ పరంగా ఇద్దరు వెళ్ళాల్సిన అవసరం లేనప్పటికీ అది అంతర్గతంగా ఆధిపత్యం కోసం చేస్తున్న ప్రయత్నాలేనని పలువురు కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు. సాధారణంగా కంఠారెడ్డి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు సైతం నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో తన పట్టు సాధించారు. ఏ కార్యకర్తకు ఇబ్బంది కలిగినా వెంటనే వారిని పరామర్శించి ఆర్థిక సాయం చేయడం ఆయనకు పరిపాటి. బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చాక సైతం ఇదే విధానం కొనసాగించడంతో మంచి గుర్తింపు లభించింది. కంఠారెడ్డికి నియోజకవర్గంలో మంచి పట్టుండడంతో పార్టీని బలోపేతం చేయడమే కాకుండా కార్యకర్తల మద్దతు సైతం కూడగట్టుతున్నారు. ఇక్కడే పద్మాదేవేందర్‌రెడ్డి వర్గీయులకు తలనొప్పిగా మారిందని చెప్పొచ్చు.

### కంఠారెడ్డికి ఇచ్చిన వాగానం నెరవేరేనా ?

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డికి పార్టీ అధిష్టానం ఖచ్చితమైన వాగ్ధానం చేసింది. ఈ విషయంలో స్వయంగా మాజీ మంత్రి హరీష్‌రావు, పద్మాదేవేందర్‌రెడ్డి దంపతులు కంఠారెడ్డి ఇంటికి వెళ్ళి పార్టీ అధ్యక్ష పదవి ఇస్తామని వాగ్ధానం చేశారు. అయితే ఇప్పటి వరకు ఆ ఊసే ఎత్తడం లేదనేది కంఠారెడ్డి వర్గీయుల వాదన. ఒకవేళ స్థానిక సంస్థల ఎన్నికల లోపు అధ్యక్ష పదవిని అప్పగిస్తే నియోజకవర్గంలో అత్యధిక స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకుంటామని కంఠారెడ్డి వర్గీయులు భావిస్తున్నారు. కానీ అధిష్టానం ఇప్పట్లో అధ్యక్ష పదవి నియామకం చేపట్టేలా లేదు. మెదక్ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో కంఠారెడ్డికి ప్రత్యేక గుర్తింపు ఉందని, ఎలాగైనా బీఆర్ఎస్ అభ్యర్థులను గెలుపొందేందుకు శాయశక్తులా కృషి చేస్తారని కార్యకర్తలు చెబుతున్నారు.

### స్థానిక ఎన్నికలపై ప్రభావం పడకుండా...

బీఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గంలో ఇద్దరు కీలక నేతల వ్యవహారం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై పడే అవకాశం ఉందని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో అంతర్గతంగా పద్మాదేవేందర్‌రెడ్డి, కంఠారెడ్డి తిరుపతిరెడ్డి వర్గాలుగా కార్యకర్తలు విడిపోయారు. ఒకరిపై ఒకరు పోటాపోటీగా తమ ఆధిపత్యాన్ని పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ విషయంలోనే అధిష్టానం సైతం తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పాటుపడాలని సూచిస్తుండగా ఎవరి వర్గానికి చెందిన నాయకులకు, అభ్యర్థులకు టికెట్లు కేటాయించాలనే దానిపై చర్చ జరిగే పరిస్థితి ఏర్పడుతుంది. ప్రస్తుతం పద్మాదేవేందర్‌రెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షురాలిగా కొనసాగుతున్నందున అధ్యక్ష హోదాలో తాను ఎవరికి టికెట్టు కేటాయిస్తే వారికే దక్కే అవకాశం ఉంటుంది. ఇదే కంఠారెడ్డి తిరుపతిరెడ్డి వర్గీయులను కలవర పెడుతోంది. ఇలాంటి పరిస్థితి కలగకుండా కంఠారెడ్డికి కొన్ని మండలాలు, పద్మాదేవేందర్‌రెడ్డికి కొన్ని మండలాల బాధ్యతను అప్పగిస్తే ఇద్దరు నేతలకు సమన్యాయం చేసినట్లవుతుందని కార్యకర్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై అధిష్టానం పెద్దలు సైతం చర్చిస్తున్నట్లు సమాచారం. నియోజకవర్గంలో ఒక్కరి ఆధిపత్యం కొనసాగించకుండా సమన్యాయంగా బాధ్యతలు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని యోచిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

### బీఆర్ఎస్ హవాలో ఒంటరి పోరు

రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ అధికారంలో ఉండి హవా కొనసాగుతున్న సమయంలో సైతం మెదక్ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడంతో అప్పట్లో ఆ పార్టీ నేతగా ఉన్న కంఠారెడ్డి పాత్ర ఎంతో ఉంది. బీఆర్ఎస్‌కు ధీటుగా ఒంటరి పోరాటం చేస్తూ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి అనేక స్థానాలను గెలుపించుకున్నారు. డీసీసీ అధ్యక్షుని హోదాలో 5 జడ్పీటీసీలు, 4 ఎంపీపీలు, మున్సిపల్ కౌన్సిలర్లను గెలిపించారు. ప్రస్తుతం కంఠారెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో అప్పటి కాంగ్రెస్ వర్గీయులు సైతం కంఠారెడ్డికి మంచి సన్నిహితంగా ఉన్నారు. పార్టీలకు అతీతంగా బేదాభిప్రాయాలు లేకుండా కలుపుకుపోయే కంఠారెడ్డికి సముచిత న్యాయం కల్పిస్తే బీఆర్ఎస్‌కు తిరుగుండదనే అభిప్రాయాన్ని కార్యకర్తలు వ్యక్తం చేస్తున్నారు.

# మార్పులకు అనుగుణంగా జర్నలిజం




- రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి
- వార్తలు ప్రజల్ని ప్రభావితం చేస్తాయి
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట ప్రతినిధి,జూలై 18 (సిరి న్యూస్)** ఆధునిక యుగం జర్నలిజంలో చరిత్రాత్మకమైన మార్పులు వస్తున్నాయని మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం సిద్దిపేట లోని విపంచి కళా వేదిక లో పాత్రికేయులకు రెండు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని, సాంకేతికతను సమగ్రంగా తెలుసుకుంటే వార్తల సేకరణ సులభం అవుతుందని,పాఠకుల వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా వార్తలు ఉండాలని, తెలుగు వార్తలను సులువైన భాషలో వ్రాయాలని సూచించారు. త్వరలోనే మీడియా అకాడమీ ఆధ్వర్యంలో Ai అనే అంశంపై సెమినార్ వర్క్ షాప్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. సిద్దిపేట శాసనసభ్యులు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ, రాజకీయ రంగంలోనైనా, మీడియా రంగంలో అయినా, ఇతర ఏ రంగంలోని వారు అయినా ప్రతినిత్యం సామాజిక మార్పులకు, అవసరాలకు అనుగుణంగా మనల్ని మనం తీర్చిదిద్దుకోవాలని జర్నలిస్టులు క్షేత్రస్థాయిలో పర్యటించి అనేక వార్తలను సేకరించి, అధికారులతో ధృవీకరించుకొని, క్రోడీకరించి వార్తలను విడుదల చేస్తారన్నారు. ఆయా వార్తలు ప్రజల్ని ప్రభావితం చేస్తాయన్నారు. శిక్షణ ద్వారా నైపుణ్యాలు పొంది ప్రజల మన్ననలను పొందేలా జర్నలిస్టులు ప్రతి విషయాన్ని విపులీకరించి సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో వార్తలు రాయాలన్నారు. సమాజంలో యువత బెట్టింగ్, డ్రగ్స్ బారినపడి చెడిపోతున్నందున దానిని నిర్మూలించడానికి పరిశోధనాత్మక వార్తలు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల కాలంలో మైక్రో ఫైనాన్స్ ఆగడాలు ఎక్కువ వారి వేధింపులను తట్టుకోలేక బాధితులు అనేక అవస్థలు అవమానాలు చివరికి ఆత్మహత్యలకు దారి తీస్తున్నాయి అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు సమాచార హక్కు చట్టం 2005 అనే అంశంపై సీనియర్ జర్నలిస్ట్, ఆర్టిఐ మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి, వార్త కథనాలు ప్రత్యేక కథనాలు అనే అంశంపై దిశా ఎడిటర్ మార్కండేయ, భాషా తప్పుఒప్పులు, దిద్దుబాటు అనే అంశంపై విశాలాంధ్ర ఎడిటర్ ఆర్.వి రామారావు బోధించారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర రావు, రంగాచారి తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారి దయతో అందరూ బాగుండాలి

- -రూరల్ మండలం పుల్లూరు గ్రామం లో దుర్గా మాత ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట రూరల్,జూలై 18 (సిరి న్యూస్)** అమ్మవారి దయతో పాడి.. పంటలు బాగుండి, అందరూ చల్లగా ఉండాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కోరారు. రూరల్ మండలం పుల్లూరు గ్రామం లో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో దుర్గా మాత ప్రథమ వార్షికోత్సవాల్లో.. పోచమ్మ బోనాల్లో పాల్గొన్నారు. మన రంగనాయక సాగర్ లో నీళ్లు ఉంటే పంట పొలాలకు ఇబ్బంది ఉండేది కాదని,కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం గేట్లు ఎత్తక నీళ్లు లేవని..కెసిఆర్ కు పేరుస్తుందని కాళేశ్వరం గేట్లు తెరవడం లేదని ఆరోపించారు. కెసిఆర్ ప్రభుత్వం లో ఇప్పటికె సాగు నీరు ఇచ్చామని, అమ్మవారి దయతో దీవెన తో అన్నింటా శుభం చేకూరాలన్నారు.



# బడులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

- మా హయాంలో పాఠశాలలను కార్పొరేట్ స్థాయి లో తీర్చిదిద్దినం
- సిద్దిపేట జిల్లాను పదిలో పస్ట్ గా నిలిపాము
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట ప్రతినిధి,జూలై 18 (సిరి న్యూస్)** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోవడంలేదని, ఇంతవరకు ఒక్క ప్రభుత్వ పాఠశాలను కూడా నిర్మించలేదని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. చిన్న కోడూరు మండల కేంద్రం లో జిల్లా పరిషత్ పాఠశాల లో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ తో కలసి కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వ్యవస్థకు ఒక్క రూపాయి కూడా ఇప్పటి వరకు ఇవ్వలేదని,కేసీఆర్ ప్రభుత్వ హాయంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసినట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఎనిమిది సంవత్సరాలు వరుసగా ఒకటి లేదా రెండు స్థానాల్లో ఉండేదని గుర్తు చేశారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు,గురువులకు మంచి పేరు తీసుకురావాలని,నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని తెలియజేశారు. విద్యార్థులు సోషల్ మీడియాకి,వాట్సాప్ కు దూరంగా ఉండాలని, విద్యార్థులు భవిష్యత్తుకు బంగారు బాటలు వేయించుకోవాలని సూచించారు. దాతల సహకారంతోటి దుస్తులను పంపిణీ చేశారు . పోయిన సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సిద్దిపేట జిల్లా 24 ర్యాంకు రావడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్, అధికారులు,ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు,విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.





# సిబ్బంది,అధికారులు సమన్వయంతో పని చేయాలి

- ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి
- పోలీస్ కమిషనర్ అనురాధ

**సిద్దిపేట కలెక్టరేట్,జూలై 18 (సిరి న్యూస్)** సిబ్బంది,అధికారులు సమన్వయంతో పనిచేసి, ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా మెలగాలని పోలీస్ కమిషనర్ అనురాధ కోరారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్, మహిళ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. పోలీస్ స్టేషన్ ల చుట్టూ పరిసర ప్రాంతాలను, సీజ్ చేసిన వాహనాలను,రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. పోలీస్ స్టేషన్లో వివిధ కేసులలో ఉన్న వాహనాల అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని సంబంధిత ఇన్స్పెక్టర్ వాసుదేవరావుకు సూచించారు. పోలీస్ అధికారులు,సిబ్బంది తరచుగా గ్రామాలను పట్టణాలలో ఉన్న వార్డులను సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదగా మాట్లాడాలని సూచించారు, ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. పోలీస్ అధికారులు,సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి,నీతి నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. మహిళా పోలీస్ స్టేషన్కు వచ్చే మహిళల పట్ల సానుభూతితో వ్యవహరించి సమస్యలు పరిష్కరించాలని, భార్య భర్తలకు, కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించేటప్పుడు జాగ్రత్తగా పాటించాలని తెలిపారు. కౌన్సిలింగ్ వచ్చే భార్యాభర్తలకు మూడుసార్లు కౌన్సిలింగ్ నిర్వహించాలని,వారి కాపురాలు నిలబెట్టే విధంగా వారి సాధక బాధకాలు తెలుసుకొని కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్, వాసుదేవరావు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్ఐలు చంద్రయ్య, నాగరాణి, నవత, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సీసీ నితిన్ రెడ్డి, రాష్ట్ర పోలీసు సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.




# చెత్తను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

- ప్రభుత్వ ఆసుపత్రి యాజమాన్యానికి భారీ జరిమానా విధించిన మున్సిపల్ కమిషనర్

**సిద్దిపేట టౌన్,జూలై 18 (సిరి న్యూస్)** చెత్త విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని, చెత్తను వేరు చేయనందుకు మున్సిపల్ అధికారులు ప్రభుత్వ ఆసుపత్రి యాజమాన్యానికి రూ.ముప్పై వేలు జరిమానా విధించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వెలువడిన వ్యర్థాలను వేరు చేసి ఇస్తున్నారా..లేదా అని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అట్టి డంపర్ బిన్ లలో వ్యర్థాలను వేరు చేయకుండా అన్నింటిని కలిపి వేయడం గమనించి ఫైర్ అయ్యారు. అందులో ఉన్నటువంటి హానికర చెత్త,ఇంజక్షన్లు చెత్త డబ్బా నుండి సేకరించి సమయంలో మున్సిపల్ కార్మికులకు ఏదైనా అపాయం కలిగితే ఎవరూ బాధ్యులని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే పలుమార్లు చెత్తను వేరుచేసి ఇవ్వాలని హెచ్చరించడం జరిగిందని, అయినప్పటికీ తీరు మారడం లేదనీ ఆస్పత్రి యాజమాన్యానికి జరిమానా విధించడం జరిగిందన్నారు. కోమటి చెరువు వద్ద నుండి వెళ్తున్న సమయంలో బ్రిడ్జి వద్ద సత్య అనే వ్యక్తి తన ఇంట్లో వెలువడినటువంటి చెత్తను బ్రిడ్జి వద్ద వేయడం గమనించి వెంటనే వాహనాన్ని నిలిపి, ప్రతిరోజు ఉదయాన్నే ఇంటింటికి వచ్చి మున్సిపల్ వారి చెత్త వాహనానికి మాత్రమే చెత్తను వేరు చేసే అందించాలని ఎందుకు బహిరంగ ప్రాంతాల్లో వేస్తున్నారని హెచ్చరించారు. చెత్తను బహిరంగ ప్రాంతాల్లో వేసినందుకు వారికి రూ.ఐదు వందలు జరిమానా విధించారు. కోమటి చెరువు వద్ద ఉన్నటువంటి బ్రిడ్జి పైనుండి ఎవరు చెత్తను కెనాల్ లో వేయడానికి వీలు లేకుండా కంచె ఏర్పాటు చేస్తున్న మనలను పరిశీలించారు.



# స్థానిక ఎన్నికలపై యువత చూపు

- నేతల చూపు,యూవత వైపు
- రిజర్వేషన్ల పై ఉత్కంఠ
- గ్రామాలలో మొదలైన ప్రచార సందడి
- దేవాలయ ఉత్సాహాల్లో పోట,పోటీగా బ్యానర్లతో ప్రచారం
- మండలం లో 12,ఎంపీటీసీ స్థానాలు, 1,జడ్పీటీసీ, స్థానం
- అదృష్టం ఎవరికీ వరించునో

**చేగుంట జులై 18,సిరి న్యూస్ ః** స్థానిక సంస్థల ఎన్నికలు అనేది దేశంలోని, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో, భారత రాజ్యాంగంలోని 73వ సవరణ నిబంధనల ప్రకారం స్థానిక సంస్థల ప్రతినిధులను ఎన్నుకోబడుతరు, తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నిక నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ ఏర్పాట్లను సిద్ధమైంది, మండలంలో 12 ఎంపీటీసీ, 1,జడ్పీటీసీ స్థానం ఉంది, చేగుంట మండలం లో, 29,866, మహిళలు,28,999 పురుషులు ఉన్నారు,2016 లో జరిగిన జిల్లాల పునర్వ్యవస్థీకరణకు ముందు కూడ, ఈ మండలం మెదక్ జిల్లాలోనే ఉండేది, ప్రస్తుతం చేగుంట మండలం తూప్రాన్ రెవెన్యూ డివిజన్ లో ఉంది, అంతకుముందు మెదక్ డివిజన్లో ఉండేది, 2009 లో కొత్తగా ఏర్పడిన దుబ్బాక నియోజకవర్గంలో చేగుంట మండలాన్ని కలపబడింది, ప్రధాన కార్యాలయాన్ని చేగుంట పట్టణ కేంద్రంలో ఉన్నహి, మండలంలో ప్రధాన పార్టీల నాయకుల్లో రిజర్వేషన్లపై ఉత్కంఠ నెలకొంది, ఈసారి తమకు బిసి వర్గంలో రిజర్వేషన్ అనుకూలిస్తుందని ప్రతి పార్టీలో ఇద్దరు,ముగ్గురు, నాయకులు అధిష్టానం వైపు పరుగులు తీస్తూ,ఇంచార్జ్ దృష్టిలో కనబడడానికి జాతర ఉత్సవాల్లో, ఆర్థిక సహాయం అందించడంలో, వారి పేర్లను వాడుకుంటూ బ్యానర్లో ఫోటోలు వేయడం జరుగుతుంది, గ్రామాల్లో ఉన్న నాయకులు యువతను తమ వైపు తిప్పుకోవడానికి , క్రీడా వస్తువులు, దావతులు ఇవ్వడం జరుగుతుంది, త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో పై చేయి ఎవరికి వరించునో వేచి చూడాల్సిందే.

# నమ్మిన వారికి కొంగుబంగారం మహంకాళి మాత



- ప్రతిఏట బోనాలు భక్తిశ్రద్ధలతో పూజలు
- నేడే కల్యాణం
- ఆదివారం బోనాల ప్రదక్షిణ

**రామాయంపేట జులై 17 (సిరి న్యూస్) :** లోకాలనేలే మహంకాళి మాత విశ్వ ప్రళయాన్ని నిర్వర్తించి పాపులను శిక్షించి దన్నార్ములను రక్షించి దుర్గగా అజ్ఞానం నుండి చైతన్యం చేసే సరస్వతిగా సిరి సంపదలను ఇచ్చి సంతానం విజయాలను విజయ లక్ష్మి స్వరూపం రామాయంపేట పట్టణంలో వందల సంవత్సరాల క్రితం కలరా వ్యాధి వ్యాపించి ప్రజలు నష్టపోతున్న సమయంలో సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి ప్రతి రూపమును పట్టణానికి చెందిన సరాపు వంశీయులు అమ్మవారిని అమ్మోరు గద్ద ప్రాంతంలో ప్రతిష్టించినట్టు తెలుపుతారు. అమ్మవారి దయతో ప్రజలు కలర వ్యాధి నుండి తేరు కొనడంతో ప్రజలు కొంగు బంగారంగా రామాయంపేట రక్షణ దేవతగా పూజిస్తూ ప్రతి సంవత్సరం గతంలో దున్నపోతుల బలి కూడా ఇచ్చేవారు. కానీ అమ్మవారిని సాత్విక దేవతగా పురోహితుల చేత పునర్ ప్రతిష్ట చేయడంతో పాటు అమ్మవారికి నిత్య పూజాదులు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో అమ్మవారి ఉత్సవాల్లో ఐదు రోజులపాటు జరిగే అంకురార్పణ తోపాటు అభిషేకం, నోములు, కళ్యాణం, బోనాల ఊరేగింపు ప్రదక్షిణ తోపాటు తొట్టెలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. అనేకమంది కోరికలు ఫలించి సంతానం ఇష్ట కోరికలు ఆరోగ్యం కలగడంతో నేటి వరకు అమ్మవారికి ప్రతిరోజు భక్తుల సందడి కొనసాగుతూనే ఉంటుంది. దేవాలయం నానుకొని ఉన్న రావి చెట్టు వందల సంవత్సరాల నాగేంద్రుని రూపంగా స్థానికులు భక్తులు భావిస్తారు. ఆషాఢ బోనాలలో రామాయంపేట నలుమూలల నుండి అన్ని కులాల నుండి బోనాల సమర్పణ జరుగుతుంది. ముఖ్యంగా సగర్ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక తొట్టెల కొటారు బండ్లు ప్రతి ఇంటి నుండి తీయడం జరుగుతుంది. పట్టణంలోని దుర్గమ్మ దేవాలయం నుండి దుర్గమ్మ బస్తీ యువజన సంఘం ఆడంబరంగా కొటారుబండి గొర్రె పోతులతో కట్టించి పోతరాజులతో ఊరేగింపుగా వస్తారు. అమ్మవారికి తొట్టెల సమర్పిస్తారు. నేడు కళ్యాణోత్సవం తొట్టెల ఊరేగింపు జరుగుతుందని ఆలయ చైర్మన్ పాండురంగ చారి కొట్టిండా రవి తెలిపారు.

# మహంకాళి అమ్మవారి ఫలహారం బండికి ఆహ్వాన పత్రిక అందజేత




**చేగుంట, జులై 18 (సిరి న్యూస్):** హైదరాబాద్ గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్" జగ్గారెడ్డి ని చేగుంట మహంకాళి అమ్మవారి బోనాల జాతర సందర్భంగా యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ ఆధ్వర్యములో జరిగే మహంకాళి అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమానికి రావాలని ఆహ్వాన పత్రికను అందజేసినదుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), కాశ పోయిన భాస్కర్, అంకన్న గారి సాయికుమార్గౌడ్, తాడెం వెంగళరావు, కోమటిరెడ్డి పద్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమమే మా ధ్యేయం

- నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి



**పెద్ద శంకరంపేట జులై 18 (సిరి న్యూస్) :** పెద్ద శంకరంపేట కేంద్రంలో శుక్రవారం నాడు మండల ప్రజా పరిషత్ లోని మహిళా సమైక్య వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో పేట మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 40 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పార్టీలకు అతీతంగా ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను పేదలకు అమలు చేయడం జరుగుతుందన్నారు. తొమ్మిది రోజుల్లోనే 9,000 కోట్ల రూపాయల డబ్బులను రైతుల ఖాతాలలో ఎకరాకు 6000 చొప్పున వేయడం జరిగిందని అలాగే రెండు లక్ష రూపాయల వరకు రైతులకు రుణమాఫీ జరిగిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వారి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలను సూచించారు.

# ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారి సన్నిధిలో బీజేపీ రాష్ట్ర నేతలు



**పాపన్నపేట, జులై 18 (సిరి న్యూస్) :** పవిత్ర పుణ్య పుణ్యక్షేత్రమైన నాగుసానిపల్లి గ్రామ శివారులో గల ఏడుపాయల శ్రీ వన దుర్గ భవాని మాత అమ్మవారిని శుక్రవారంనాడు తెలంగాణ బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు రామచంద్రరావు దర్శించుకున్నారు. ఆయనతో పాటు మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి లు అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న బీజేపీ నేతలకు ఆలయ అర్చకులు రాజగోపురం వద్ద పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దర్శనం అనంతరం, ఆలయ కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్ బీజేపీ నేతలను శాలువాలతో సత్కరించి, అమ్మవారి జ్ఞాపికలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీవీఆర్ఐటీ కళాశాలలో గ్లోబల్ కేస్ స్టడీ కాంపిటీషన్




**నర్సాపూర్ జులై 18 (సిరి న్యూస్) :** గ్రాడ్రైట్ సంస్థ సన్నీ ఒసేగో, లీగ్ యూనివర్సిటీ రూట్జర్స్ బిజినెస్ స్కూల్, అమెరికాలోని ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలతో కలిసి గ్లోబల్ కేస్ స్టడీ కాంపిటీషన్-2025 ను శుక్రవారం బి వి ఆర్ ఐ టి కాలేజీలో నిర్వహించారుఈ పోటీ బయో మెడికల్,కెమికల్,ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్ విభాగాల విద్యార్థుల కోసం రూపొందించబడింది. ఈ కార్యక్రమం లో విద్యార్థులు తమ తరగతుల్లో నేర్చుకున్న విద్యను ప్రపంచ స్థాయిలో అన్వయించి ఆరోగ్య సంరక్షణ, రసాయన నిర్వహణ, ఔషధ ఆవిష్కరణ వంటి రంగాలలో ఉన్న సమస్యలకు పరిష్కారాలను కనుగొనడంలో భాగస్వాములు అవ్వడం విద్యార్థులు గ్లోబల్ సమస్యలపై ఆధారిత సంక్షిప్త కేస్ స్టడీల పై కలిసి పని చేసి, అంతర విభాగ పరిజ్ఞానంతో వినూత్న పరిష్కారాలను ప్రతిపాదించారు. ప్రిన్సిపల్ డా. సంజయ్ దూబే. అలాగే వి భాగా అధిపతులు డా. పి. విష్ణు, డా. రాధికా, డా. సృజన, శిక్షణ, ప్లేస్మెంట్ అధికారి బంగా రాజు, ప్రణిత, మేనేజర్ బాపిరాజు, వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన తండాలో వీధికుక్కల దాడి

- మూడేళ్ల బాలుడు మృతి



**శివంపేట్ జులై 18 (సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని రూప్లా తండాలో వీధి కుక్కల దాడిలో ఓ బాలుడు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. రూప్లా తండాకు చెందిన లావణ్య, ఓబ్యా దంపతుల మూడేళ్ల నితిన్ శుక్రవారం బయట ఆడుకుంటుండగా వీధి కుక్కలు దాడి చేశాయి అని, దాడిలో తీవ్రంగా గాయపడిన నితిన్ ను నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ నితిన్ శుక్రవారం సాయంత్రం మృతి చెందారు.

# ఆరూరులో ప్రజాభిప్రాయ సేకరణ



**సదాశివపేట. జులై 18 (సిరి న్యూస్) :** సదాశివపేట్ మండలం ఆరూర్ గ్రామంలో TGIIC శాఖ ఆధ్వర్యాంలో ఏర్పాటు చేయబోయే పారిశ్రామిక పార్కు కొరకు సర్వే. నెం. 224, 263 మరియు 268 లలో విస్తీర్ణం 193.14 ఎకరాలకు ప్రాథమిక ప్రకటన జూన్ 18, 2025 నాడు జారీ అయినది. ఈ సందర్భంగా భూసీకరణ చట్టం - 2013 లోని సెక్షన్ 11(2) ప్రకారం ఆరూర్ గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణకు గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఇట్టి గ్రామసభకు భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిసిజనల్ అధికారి అధ్యక్షత వహించారు. ఈ సభలో గ్రామ ప్రజాప్రతినిధులు మరియు రైతులు తమ అభిప్రాయాలను తెల్పడం జరిగింది. రైతులకు సంతృప్తికరంగా సమ్మతమైన నష్ట పరిహారం చెల్లించాలని కాలుష్యరహిత పరిశ్రమ లను మాత్రమే ఏర్పాటు చేయాలని గ్రామ అవసరాలకు అదనంగా దేవాలయాలు, పాఠశాల, స్మశాన వాటిక, ఇతర అవసరాలకు కొంత భూమి కేటాయించాలని కోరడం జరిగింది. సాగులో ఉన్న భూములను మినాహాయించాలని విన్నపించారు. ఈ విషయాలపై TGIIC జోనల్ మేనేజర్ మాట్లాడుతూ గ్రీన్ జోన్, ఆరెంజ్ జోన్ లో వచ్చే పరిశ్రమల ఏర్పాటు చేస్తామని, తయారీ MSME పరిశ్రమల ఏర్పాటు చేస్తామని, యువతకు వారి సమర్ధాన్ని బట్టి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఇట్టి విషయాలపై భూసేకరణ అధికారి మరియు RDO వివరణ ఇచ్చారు. భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం విషయంలో వారికి న్యాయమైన పరిహారం దక్కడానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామ అవసరాలకొరకు భూమి కేటాయించడం గురించి పరిశీలిస్తామని తెలిపారు. అదేవి ధంగా కాలుష్య రహిత పరిశ్రమలు మాత్రమే ఏర్పాటు చేస్తామని అట్టి పరిశ్రమలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. RDO రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సమ్మతి మేరకే భూసేకరణ జరుగుతుందని, ఎటువంటి మధ్యవర్తులకు అవకాశం ఇవ్వద్దని గ్రామ అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలని, ఏ సందేహాలున్న రెవిన్యూ, TGIIC అధికారులను సంప్రదించవచ్చని వివరించారు. TGIIC జోనల్ అధికారి, తహశీల్దార్, సదాశివపేట్ మరియు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఆరూర్ మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# వందరోజుల కార్యాచరణ ప్రణాళికపై సమావేశం

## 100 రోజుల ప్రణాళిక భాగంగా మొక్కలు నాటిన కమిషనర్



**జిన్నారం, (సిరి న్యూస్) :** గడ్డపోతారం మున్సిపాలిటీ కమిషనర్ వెంకట రామయ్య గడ్డపోతారం మున్సిపాలిటీ సమావేశ మందిరంలో 100 రోజుల కార్యచరణ ప్రణాళిక తయారుపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు.. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటరామయ్య మాట్లాడుతూ ప్రణాళిక రూపకల్పనకు సంబంధించిన వార్డు అధికారులు పర్యటించి సమస్యలను గుర్తించాలన్నారు అనంతరం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం మంత్రి కుంట గ్రామాలలో వందరోజుల ప్రణాళికలో భాగంగా పర్యావరణాన్ని కాపాడాలని మొక్కలు నాటి కాలుష్య రహిత సమాజాన్ని భావితరాలకు అందించాలని కమిషనర్ సూచించారు అదేవిధంగా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు పారిశుధ్య సేవలు అందించడం లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. మున్సిపల్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు అధైర్యపడొద్దు

- అండగా ఉంటాం
- బీఆర్ఎస్ పట్టణ నాయకులు



**జహీరాబాద్, జూలై 18 (సిరి న్యూస్) :** గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం లో జహీరాబాద్ పట్టణంలోని హోతికే వద్ద పది ఎకరాల ప్రభుత్వ భూమిలో సుమారు 36 కోట్ల వ్యయంతో 660 డబుల్ బెడ్ రూమ్ లను నిర్మించడం జరిగింది.. రాజకీయాలకతీతంగా అధికారులు లాటరీ పద్ధతిలో డ్రా తీసి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది.. 2023 సంవత్సరం అక్టోబర్ 7 అప్పటి జిల్లా మంత్రివర్యులు హరీష్ రావు గారు, స్థానిక శాసనసభ్యులు మాణిక్ రావు గారితో కలిసి లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించి లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు... రెండు సంవత్సరాల కాలం గడిచినప్పటికీ ఇప్పటికీ అధికారులు లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అప్పజెప్పలేరు... ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు నామారవి కిరణ్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్లను లబ్ధిదారులకు అందజేయడంలో ప్రస్తుత ప్రభుత్వ అధికారుల అలసత్వం తగదని అన్నారు... గతంలోనే లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాలను అందించిన కూడా తిరిగి అధికారులు లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పరిశీలన చేయడం వల్ల లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారు అని అన్నారు.. లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ లను అప్పజెప్పాలని లేనియెడల BRS పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు... కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజక వర్గం అధ్యక్షుడు బండి మోహన్, పట్టన పార్టీ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ యాకూబ్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు రాకేష్,ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప,సినియర్ నాయకులు తులసి, పూరషోత్తం రెడ్డి, నర్సింహా రెడ్డి,అలీ, గణేష్, నరేష్ రెడ్డి, దీపక్ అప్పి, ప్రవీణ్ మెస్సి పాల్గొన్నారు.....

# మహాత్మా జ్యోతి బాపూలే పాఠశాలలో బోనాల సందడి



**ఝరాసంగం జులై 18 (సిరి న్యూస్) :** ఆషాడ మాసం బోనాల పండగ సందర్భంగా మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి బాపులే బాలికల (గురుకుల) పాఠశాలలో శుక్రవారం విద్యార్థినులు, ఉపాధ్యాయులు బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థినులు తెలంగాణ సంప్రదాయ దుస్తులు ధరించి బోనం ఎత్తుకుని సంబరాలు చేసుకున్నారు. విద్యార్థినులు అమ్మవారు,పోతరాజు వేషధారణతో విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా మహాకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రెసిల్లా మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతిబింబం బోనాల పండుగ అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో బోనాల సంబురాలు




**పటాన్ చెరు, జూలై 18 (సిరి న్యూస్) :** పటాన్ చెరు పట్టణంలోని శాంతినగర్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా బోనాల సంబరాలు నిర్వహించారు. శుక్రవారం కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్ డైరెక్టర్ అచ్చి నాగరాజు ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ప్రసన్న విద్యార్థిని విద్యార్థులతో ఎంతో సంబురంగా బోనాల సంబరాలను జరిపారు. ఈ బోనాల సంబరాలలో విద్యార్థిని విద్యార్థులు పోతురాజు వేషాలతో, అమ్మవారి వేషధారణతో వేషధారణలతో ఎంతగానో అలరించారు. స్కూల్ ప్రిన్సిపల్ ప్రసన్న సహకారంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు పోచమ్మ తల్లికి బోనం సమర్పించారు. అనంతరం ప్రిన్సిపల్ ప్రసన్న మాట్లాడుతూ... ఈ సంవత్సరం అమ్మవారి దీవెనలు విద్యార్థులు, ఉపాధ్యాయులపై ఉండాలని వేడుకుంటున్నట్లు తెలిపారు. అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పై ఉండాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు, విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల అందజేత



**కొండాపూర్, 18 జూలై (సిరి న్యూస్) :** కొండాపూర్ మండల్ గంగారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందిచడం జరిగింది. ఎంపిడిఓ సత్తయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు,కొండాపూర్ మాజీ ఎంపిటీసీ నర్సింహా రెడ్డి,పంచాయతీ కార్యదర్శి మంజుల,గ్రామ పెద్దలు నర్సింహారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ నర్సింలు, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వప్న,చెందమా, హనుమంత్ రెడ్డి,కిరణ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ యాదవ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

- ప్రగతి కనిపించేలా అధికారులు కృషిచేయాలి
- డిజిటల్ రిసర్వే నిర్వహణ వేగంగా పూర్తిచేయాలి
- సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 18 (సిరి న్యూస్) :** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య లబ్ధిదారులకు సూచించారు. శుక్రవారం వట్టిపల్లి మండలం, దేవనూరు గ్రామంలో బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మాణ లో వున్నా ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఎంత త్వరగా పూర్తిచేస్తే అంత త్వరగా బిల్లులు లబ్ధిదారులకు అందిస్తామని తెలిపారు. స్వయం సహాయక బృందాలలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు వడ్డీ లేని రుణాల ద్వారా ఇంటి నిర్మాణానికి సహకారం అందిస్తామని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను నేరుగా కలిసి, వారు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలని, ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తేవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు కృషి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణం పనులు పూర్తి చేయడంలో జిల్లాను అగ్రగామి గా నిలపాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ పాండు, రెవెన్యూ అధికారులు మండలపరిషత్ అధికారులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

**డిజిటల్ రిసర్వే నిర్వహణ వేగంగా పూర్తి చేయాలి-కలెక్టర్ ప్రావీణ్య**

వట్టిపల్లి మండలం సాహేద్ నగర్ గ్రామంలో డిజిటల్ రిసర్వే కార్యక్రమాన్ని వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వట్టిపల్లి మండలం, సాహేద్ నగర్ గ్రామంలోజరుగుతున్న డిజిటల్ రిసర్వే కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పరిశీలించారు. రైతుల సర్వే నెంబర్ల సమస్యలు పరిష్కరించడానికి డిజిటల్ రిసర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ డిజిటల్ రిసర్వే పైలట్ ప్రాజెక్టు గా రాష్ట్రంలో ములుగు, ఖమ్మం ,జగిత్యాల, మహబూబ్ నగర్ , సంగారెడ్డి జిల్లాలను ఎంపిక చేయడం జరిగింది. వాటిలో సంగారెడ్డి జిల్లా, వట్టిపల్లి మండలం, సాహేద్ నగర్ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలోని రైతులతో మాట్లాడారు. భూసమస్యలు ఉంటె డిజిటల్ సర్వేలో పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వ్ ల్యాండ్ రికార్డ్ సహాయ సంచాలకులు ఐ నేష్, ఆర్ డి ఓ పాండు , రెవెన్యూ అధికారులు మండలపరిషత్ అధికారులు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్లు వార్డుల్లో తిరగాలి

- ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా చూడాలి
- వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాల డ్రైనేజీలు గుర్తించి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి
- 100 శాతం ప్రాపర్టీ టాక్స్ వసూలు చేయాలి
- యాక్షన్ ప్లాన్ ప్రకారం వన మహోత్సవంలో మొక్కలు నాటాలి
- జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ సమీక్ష
- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 18 (సిరి న్యూస్) :** జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల మున్సిపల్ కమిషనర్లు ఉదయాన్నే వార్డుల్లో తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని మున్సిపాలిటీల, మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ సమీక్ష జరిపారు.జిల్లాలో వంద రోజులు యాక్షన్ ప్లాన్ లో భాగంగా గత జూన్ నుండి చేపట్టిన కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్ జోన్లు ప్రారంభమైనట్లు కలెక్టర్ తెలిపారు. యాక్షన్ ప్లాన్ లో భాగంగా మున్సిపల్ కమిషనర్లు అన్ని వార్డులలో శానిటేషన్ ప్రణాళికల ప్రకారం చర్యలు చేపట్టాలన్నారు. పట్టణాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ సిబ్బంది అవసరమైన జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు ఇంటింటికి తిరిగి చెత్త సేకరణ స్వచ్ఛ ఆటోల్లో ప్రతిరోజు వార్డుల్లో తిరిగి చెత్త సేకరణ జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు ఉదయాన్నే వార్డుల్లో తిరిగి సమస్యలు పరిష్కరించాలన్నారు. వనమహోత్సవం ప్రకారం అన్ని మున్సిపాలిటీలలో మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.మున్సిపాలిటీలలో పెండింగ్ ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు,డ్రైనేజీలను గుర్తించాలని డ్రైనేజీల్లో మీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. భారీ వర్షాలకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పాత భవనాల ముందుగా గుర్తించాలన్నారు. ఆ భవనాలు నుండి ప్రజలను కాలి చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. మున్సిపాలిటీలలో, హెచ్ఎండిఏ లలో ఉన్న అన్ని పార్కు స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి కాపాడాలని, బోర్డులు ఏర్పాటు చేయాలని మునిసిపల్ కమిషనర్లు సూచించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో 100 శాతం ప్రాపర్టీ టాక్స్ రికవరీ చేయాలని తక్కువగా ఉన్న వార్డులలో ప్రాపర్టీ టాక్స్ వసూ లు చేయాలని సూచించారు ఇంటింటికి తిరిగి వర్షాకాలంలో వ్యాధులు బారిన పడకుండా ప్రజలకు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు.

**కొల్లూరు టు బిహెచ్కె లో మౌలిక వసతుల కల్పనపై సమీక్ష**

జిల్లాలోని కొల్లూరు టు బిహెచ్కె గృహాలకు మౌలిక వసతులపై కలెక్టర్ అధికారుల తో సమీక్ష జరిపారు. కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ లలో బస్తీ దౌఖానా ఏర్పాటు, చేయాలనిరాత్రి సమయంలో సిబ్బందిని ఏర్పాటు చేసి అత్యవసర సమయంలో వైద్యం అందించాలన్నారు. టు బిహెచ్కె లోఅంగన్వాడి కేంద్రం ఏర్పాటు , గృహ జ్యోతి కౌంటర్ ఏర్పాటు, బస్సు సౌకర్యం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి ఆర్డీఓ రవీందర్ రెడ్డి ట్రాన్స్కో ఇంజనీర్లు, మున్సిపల్ అధికారులు, ఇతర వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అత్యాచార యత్నం కేసులో నిందితునికి కారాగార శిక్ష

- రూ.5 వేల జరిమానా

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 18 (సిరి న్యూస్) :** గుమ్మడిదల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న మైనర్ బాలికపై అత్యాచార యత్నం కేసులో హిర్యాధి కూతురు వయస్సు 7 సంవత్సరాలు, 2వ తరగతి చదువుతూ, రోజు సాయంత్రం ట్యూషన్ కి వెళ్ళేది, రోజు మాదిరిగానే తేది 12 నవంబరు 2018 నాడు సాయంత్రం ట్యూషన్ కి వెళ్ళగా అక్కడ గ్రౌండ్ ఫ్లోర్ లో నివాసం ఉంటున్న నిందితుడు ఆకుల వీరేశం సమయం అందాజ రాత్రి 7:30 గంటల సమయంలో పిర్యాది కూతురుని తన రూంలోపలికి తీసుకుని వెళ్ళి అత్యాచారం చేయబోయాడని, అట్టి వ్యక్తిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని గుమ్మడిదల పోలీసు స్టేషన్ లో దరఖాస్తు చేయగా అప్పటి యస్.హెచ్.ఓ రాజేష్ నాయక్ ఎస్ఐ కేసు నమోదు చేసి, ఇన్వెస్టిగేషన్ అనంతరం న్యాయ స్థానంలో చార్జ్ షీట్ దాఖలు చేయగా, కేసు పూర్వపరాలను విన్న గౌరవ స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి జయంతి నిందితుడు ఆకుల వీరేశం కు 5సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 5 వేల.రూ జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. నిందితులకు శిక్షపడేలా కృషి చేసిన అధికారులు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సూర్ రెడ్డి, ఇన్వెస్టిగేషన్ అధికారి రాజేష్ నాయక్ ఇన్స్పెక్టర్, ప్రస్తుత ఎస్ఐ భరత్ భూషణ్, కోర్టు డ్యూటీ హెచ్.సి. సురేష్ కుమార్, కోర్ట్ లైజనింగ్ అధికారి హెడ్.కానిస్టేబుల్ శంకర్, కె.సత్యనారాయణ ఎస్ఐ. లను ఎస్పీ అభినందించారు.

# రాష్ట్రస్థాయి డ్యూటీ మీట్ నందు సత్తాచాటాలి

- పోలీసులలో ప్రతిభను వెలికి తీయడానికే పోలీసు డ్యూటీమీట్స్
- జోనల్ డ్యూటీ మీట్ నందు ప్రతిభ చాటిన సంగారెడ్డి, వికారాబాద్ పోలీసు అధికారులు
- జాగిలాలను రాష్ట్రస్థాయి డ్యూటీమీట్ కు ఎంపిక
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్




**సంగారెడ్డి ప్రతినిధి, జులై 18 (సిరి న్యూస్):** జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ సందర్భంగా సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం జోనల్ డ్యూటి మీట్ ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గత నెలలో నిర్వహించిన జిల్లా స్థాయి డ్యూటీ మీట్ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్ కు ఎంపిక చేయడానికి, జోన్-6 లో కమిషనరేట్స్ మినహా సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాకు చెందిన 58-మంది అధికారులు, సిబ్బందికి, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోసల్ టీంలకు ఈ రోజు జోనల్ లెవెల్ డ్యూటీ మీట్ నిర్వహించడం జరిగింది. జోనల్ డ్యూటి మీట్ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఈ నెల 26 నాడు వరంగల్ లో నిర్వహించే రాష్ట్ర స్థాయి డ్యూటి మీట్ కు ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. పోలీసుల ప్రతిభను వెలికి తీయడానికే పోలీసు డ్యూటి మీట్.. నిర్వహించడం జరుగుతుందని ఈ డ్యూటీ మీట్ నందు సైంటిఫిక్ ఎవిడెన్స్, నేరం జరిగిన తర్వాత నేరస్థలాన్ని ఏ విధంగా ప్రొటెక్ట్ చేయాలి, నేరస్థలం నందు క్లూస్ ఏ విధంగా సేకరించాలి, కంప్యూటర్ పరిజ్ఞానం, మరియు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ పని తీరుపై పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ నెల 26 న వరంగల్ లో నిర్వహించే రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్ నందు సత్తా చాటి, అనంతరం పూనే లో జరిగే నేషనల్ స్థాయి డ్యూటి మీట్ కు అర్హత సాధించాలి అన్నారు. పోలీసుల పనితీరుకు అద్దం పటె ఇన్వెసిగేషన్ లో మెళకువలు ఈ డ్యూటి మీట్ ద్వారా మరింత మెరుగ్గా నేర్చుకోవచ్చు అన్నారు. సరైన పద్ధతిలో ఇన్వెసిగేషన్ చేసి కేసును డిటెక్ట్ చేసినట్లయితే ప్రజలలో పోలీసుల పై నమ్మకం పెరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంబడి డ్యూటి మీట్ నోడల్ అధికారి అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, డీసీఆర్బీ డియస్పి శ్రీనివాస్ రావ్, ఎ.ఆర్.డియస్పి నరేందర్, వికారాబాద్ డ్యూటి మీట్ నోడల్ అధికారి ఎ.ఆర్.డియస్పి వీరేష్, యస్.బి ఇన్స్పెక్టర్స్ విజయ్ కృష్ణ, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్స్ రమేష్ డ్యూటి మీట్ అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవోగా మంజుల బాధ్యతలు స్వీకరణ



**ఝరాసంగం జూలై 18 (సిరి న్యూస్) :** ఝరాసంగం మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) గా మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పి. మంజుల బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఎంపీడీవో కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రభుత్వం ప్రజలకు అందజేసే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే అందేలా కృషి చేస్తానన్నారు.ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానన్నారు. మండలంలోని అధికారులు ప్రజా ప్రతినిధులు, నాయకులు, సహకరించాలన్నారు. నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం నుండి బదిలీపై వచ్చినట్టు పేర్కొన్నారు. ఇప్పటివరకు ఎంపీడీవోగా విధులు నిర్వహించిన సుధాకర్ నల్గొండ జిల్లాకు బదిలీపై వెళ్లారు.

# మంబాపూర్‌లో వైభవంగా పీర్ల పండుగ



**గుమ్మడిదల, జులై 18 (సిరి న్యూస్) :** ఆనందోత్సవాల మధ్య పీర్ల పండుగను ఘనంగా నిర్వహించారు. గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో మొహరం తర్వాత పది రోజులకు నిర్వహించే పెద్ద పీర్ల పండుగను గ్రామస్తులు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. గురువారం రాత్రి గ్రామంలోని ప్రజలంతా నాజ్ పేరుతో ఇంటి నుండి దట్టిలను తీసుకపోయి పీర్లకు సమర్పించారు. అనంతరం శుక్రవారం తెల్లవారుజామున సవారిని స్థానిక మసీదులో నుండి తీసుకొని మంబ చెరువు వద్దకు పోయి పూజలు నిర్వహించి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా తిరిగిన అనంతరం స్థానిక మసీదులో ఉంచారు. సాయంత్రం సవారిని ముస్లిం సంప్రదాయ ప్రకారం పూజలు చేశారు. ఈ జాతర కార్యక్రమానికి గ్రామ ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరైనారు. పీర్ల పండుగ ముస్లింల పండుగ అయినప్పటికీ గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో ఈ పండుగలను హిందు ముస్లిం అను తేడా లేకుండా నిర్వహించడం సంప్రదాయంగా వస్తుంది.

# ఆటో డ్రైవర్లకు పార్కింగ్ స్థలం కేటాయించండి

- జాతీయ రహదారుల సంస్థ ఆర్వో కృష్ణ ప్రసాద్‌ను కోరిన ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్ చెరు, జూలై 18 (సిరి న్యూస్):** జాతీయ రహదారి విస్తరణలో భాగంగా లింగంపల్లి చౌరస్తాలో ఆటో డ్రైవర్ల స్టాండ్ లేకపోవడంతో నిరంతరం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, లింగంపల్లిలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ కింద సరిపడా స్థలం కేటాయించాలని జాతీయ రహదారుల సంస్థ ప్రాంతీయ అధికారి కృష్ణ ప్రసాద్ ను పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. శుక్రవారం హైదరాబాద్ లోని జాతీయ రహదారుల సంస్థ కార్యాలయంలో కృష్ణ ప్రసాద్ తో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. శేరిలింగంపల్లి నుండి ఇస్నాపూర్ వరకు ఆటోలు నడిపిస్తూ జీవనోపాధి పొందుతున్న వేలాది మంది డ్రైవర్లకు లింగంపల్లి చౌరస్తాలో ఆటో స్టాండ్ లేకపోవడం మూలంగా గిరాకీలు లేక ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం మూలంగా ఇప్పటికే తీవ్రంగా నష్టపోయామని ఇటీవల ఆటో డ్రైవర్ల జేఏసీ సైతం తమకు విన్నవించిందని తెలిపారు. నూతనంగా నిర్మించిన లింగంపల్లి ఫ్లైఓవర్ కింద ఆటో డ్రైవర్లకు అనుగుణంగా పార్కింగ్ స్థలం కేటాయిస్తే వారి జీవితాలలో కొత్త వెలుగులు నింపవచ్చని కోరారు. ఇందుకు స్థానుకూలంగా స్పందించిన ప్రాంతీయ అధికారి కృష్ణ ప్రసాద్ త్వరలోనే ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.

# పాశమైలారం పరిధిలో కుంటల ఆక్రమణలు తొలగించండి

- హైడ్రా కమిషనర్, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులకు ఎమ్మెల్యే జీఎంఆర్ వినతి

**పటాన్‌చెరు రూరల్, జూలై 18 (సిరి న్యూస్):** ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం గ్రామ పరిధిలోగల ఆరు కుంటలు ఆక్రమణలకు గురి కావడంతో వీటిపై ఆధారపడిన మత్స్యకారుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఆక్రమణలు తొలగించి చేపల పెంపకానికి అనువుగా ఏర్పాటు చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తో పాటు నీటి పారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ అహ్మద్ హుస్సేన్ ను పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. శుక్రవారం హైదరాబాదులోని ఆయా కార్యాలయాలలో వారితో సమావేశమై కుంటల అక్రమణల పై అధికారులకు వివరించారు. ప్రధానంగా పాశమైలారం పరిధిలోని కొత్త కుంట, పాపాయిగూడ కుంట, గొల్లవాని కుంట, ఉబ్బాని కుంట, వడ్లవానికుంట, ఆరోటోని కుంటల పరిధిలోని 39 ఎకరాల ఆరు గంటల భూమి పూర్తిగా ఆక్రములకు గురైందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కుంటలు ఆక్రమణలకు గురి కావడం మూలంగా వీటిపై ఆధారపడి జీవిస్తున్న స్థానిక మత్స్యకార కుటుంబాలు స్థానిక పరిశ్రమల్లో కూలీలుగా పనిచేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆరు కుంటల పరిధిలో ఆక్రమణలు తొలగించి చేపల పెంపకానికి అణువుగా తీర్చిదిద్దాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన అధికారులు వెంటనే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# పేటలో దుర్గమ్మ జాతర



**సదాశివ పేట . జూలై 18 (సిరి న్యూస్):** సదాశివపేట పట్టణంలో ఆషాడ మాస దుర్గమ్మ జాతర ముగింపు వేడుకలు శుక్రవారంతో ముగిశాయి. నదర్ లింగమయ్య తోపాటు యువకులు ఉత్సాహంగా చిందులతో దుర్గమ్మ మందిరం వరకు చేరుకొని వద్ద జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. జాతరలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి పాల్గొని యువకులతో చిందులు వేస్తూ జాతరలో పాల్గొనడం జరిగింది. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నైపుణ్యంపై దృష్టిపెట్టాలి

- కలెక్టర్ రాహుల్ రాజ్



**నార్సింగి, జులై 18 (సిరి న్యూస్) :** విద్యార్థులు మార్కుల పైనే కాకుండా నైపుణ్యం, పరిజ్ఞానం పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల, కళాశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుని అవతారం ఎత్తిన రాహుల్ రాజ్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులకు గణిత శాస్త్రం బోధించారు. గణిత శాస్త్రం లోని సూత్రాన్ని (ఫార్ములా) ను విడమరిచి వివరించారు. ప్రశ్నలు అడిగి విద్యార్థులను ఉత్సాహ పరిచారు. విద్యార్థులు చదువు, మార్కుల తో పాటు నైపుణ్య, పరిజ్ఞానం లాంటి విషయాల పై కూడా దృష్టి సారించాలని, జీవితంలో గెలుపు సాధించాలంటే నైపుణ్యం, పరిజ్ఞానం చాలా అవసరమని అన్నారు. గత సం పదవ తరగతి ఉత్తీర్ణత 97 శాతమని, సప్లిమెంటరీ తో కలుపుకుని 98 శాతం వచ్చిందని, ఈ ఏడు ఖచ్చితంగా వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. కళాశాల పరిశీలన సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు పోతుందని ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులను రోజు తప్పనిసరిగా బడికి పంపించి నూరు శాతం హాజరు లక్ష్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు బాసటగా నిలవాలన్నారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమ మార్కులే లక్ష్యంగా జిల్లా ను ప్రథమ స్థానంలో నిలపాలని అన్నారు. 10వ తరగతి ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత శాతం సాధించామని, ఇంటర్ లో డ్రాప్ అవుట్ల కారణంగా ఉత్తీర్ణత శాతం లో వెనుకబడి ఉన్నామని, రానున్న రోజుల్లో ఉత్తమ పర్సంటేజ్ లక్ష్యంగా ముందుకు సాగు తున్నామని అన్నారు. అనంతరం వల్లూరు లో ఇందిరమ్మ గృహ నిర్మాణాలను పరిశీలిస్తూ వీలైనంత త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలని, దశలవారీగా, పారదర్శకంగా లబ్ధిదారులు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. తదనంతరం గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమ అమలు తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిడిఓ ఆనంద్, ఎంఈఓ గంగా బాయి, ఎంపీఓ సయ్యద్, కలశాల ప్రధాన ఉపాధ్యాయుడు నరేందర్ గౌడ్, ఉపాధ్యాయులు, పాఠశాల ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయుడు పూర్ణ చందర్, ఎంఎన్ఓ రామకృష్ణ, వల్లూరు పంచాయితీ కార్యదర్శి అంజి రెడ్డి పాల్గొన్నారు.

# పోచమ్మ బోనాల మహోత్సవాన్ని విజయవంతం చేయండి

- పంచాయతీ కార్యదర్శి కొమరవెల్లి రమాదేవి



**శివంపేట్, జులై 18 (సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలో ఆదివారం రోజు జరిగే గ్రామ దేవతలు అయిన పోచమ్మ మరియు ముత్యాలమ్మ దేవతల బోనాల మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని శివంపేట గ్రామపంచాయతీ కార్యదర్శి రమాదేవి గ్రామ ప్రజలకు, మరియు నాయకులకు విజ్ఞప్తి చేశారు. పోచమ్మ ముత్యాలమ్మ దేవతల దేవాలయాల వద్ద కావాల్సిన ఏర్పాట్లను చేపడుతున్నామని అన్నారు.

# అర్హులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తాం

- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రోహిత్ రావు



**మెదక్ టౌన్ జులై 18 (సిరి న్యూస్) :** మెదక్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు. లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తామని తెలియజేశారు. 260 కి పైగా సిఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. భవిష్యత్తులో బ్రహ్మాండంగా మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని, మెదక్ ప్రజలను సొంత కుటుంబ సభ్యులుగా భావిస్తామన్నారు. నియోజకవర్గ ప్రజల కష్టా, సుఖాలలో పాలు పంచుకుంటానన్నారు. మెదక్ నియోజకవర్గాన్ని బ్రహ్మండంగా అభివృద్ధి చేసుకుంటూ, రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండేలా అభివృద్ధి పరుచుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజనేయులు గౌడ్, మాజీ కౌన్సిలర్లు లక్ష్మీ ముత్యంగౌడ్, రాగి అశోక్, లక్ష్మీనారాయణ గౌడ్, రుక్మిణి కృష్ణ, పావని శేఖర్, రాజలింగం, కాంగ్రెస్ నాయకులు బొజ్జ పవన్, ఉప్పల రాజేష్ మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాన కురిసే ... రైతు మురిసే

- గ్రామాల్లో దంచిన వాన జలకళ

**కౌడిపల్లి జులై 18 (సిరి న్యూస్):** వానాకాలం పూనిన నాటి నుండి సరైన వర్షాలు లేక రైతులు ఆకాశం వైపు దీనంగా ఎదురుచూశారు. ఓవైపు వేసిన నారు మడులు ముదిరిపోతున్న వేళ ఆందోళనకు గురవుతున్న రైతులకు శుక్రవారం సాయంత్రం కురిసిన వాళ్లతో కాస్త ఊరట లభించింది. సాయంత్రం ఎడతెరిపి లేకుండా గ్రామాల్లో జల కల సంతరించుకుంది .రేపటినుండి నాట్లు జోరందుకుండడంతో రైతుల వర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటిదాకా అన్ని సిద్ధం చేసుకున్న రైతులు ఒక వాన కోసం వెయ్యి కళ్ళతో ఎదురు చూశారు. ఈ వర్షం కురడంతో ఇక నాట్లకు సిద్ధమయ్యారు. ఇప్పటికీ కొన్ని గ్రామాలలో చెరువుల్లో నీరు లేక పశువులకు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మీ వర్షం రాకతో కుంటలు కాస్త నీరు చేరడంతో ఆనందం వ్యక్తపరిచారు.

# స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలిపే లక్ష్యంగా పనిచేయాలి

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నరప రాజు రామచంద్రరావు



**చేగుంట జులై 18 (సిరి న్యూస్) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు అన్నారు, భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు దొంతిరెడ్డి ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఎమ్మెల్సీ అంజిరెడ్డి పాల్గొన్నార. మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మండల పరిధిలోని జెడ్పిటిసి, ఎంపీటీసీ లతో పాటుగా అన్ని గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులని గెలిపించుకునే దిశగా, ఎంపీ రఘునందన్ రావు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు మల్లేష్ గౌడ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరిశంకర్, రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యులు కర్ణం గణేష్ రవికుమార్, చింతల భూపాల్, నాగభూషణం, బాలచందర్, బిక్షపతి, గడ్డమీద సుజాత, లావణ్య, హరి శంకర్, సాయి ప్రసాద్, సాయిరాజ్, దాస్, సాయిబాబా, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ డీఈవో

- జిల్లా విద్యాధికారి రాధా కిషన్



**శివంపేట్, జులై 18 (సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఉపాధ్యాయులు పిల్లలతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం తరగతుల నిర్వహణ, విద్యార్థుల సామర్థ్యాలు, వివిధ రిజిస్టర్లు పరిశీలించారు. తరగతి గదుల సుందరీకరణను అభినందించి, విద్యార్థుల స్పందనల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు లక్ష్మణ రావు, స్వప్న కుమారి, రాజేంద్ర ప్రసాద్లకు పలు సూచనలు చేసారు. ఆయన వెంట ఎంఈఓ బుచ్చా నాయక్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బాలచంద్రం , క్లస్టర్ రిసోర్స్ పర్సన్ రవీందర్ , విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి




**నారాయణఖేడ్ జులై 18 (సిరి న్యూస్) :** పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు.నారాయణఖేడ్ పట్టణంలోని ఐబి గెస్ట్ హౌస్ లో శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు లాటి తూటాలకు బలి అయ్యి స్వరాష్ట్రం సాధించాక గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం కేజీ టు పీజీ విద్యను అందిస్తామని ప్రగల్భాలు పలికి విద్యావ్యవస్థను పూర్తిగా ప్రైవేటీకరణకు ప్రోత్సహించింది అన్నారు. అంతేకాకుండా గత 16 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కూడా గత ప్రభుత్వ చేసిన పొరపాట్లు చేస్తూ విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ బకాయిలు ఎనిమిది వేల కోట్ల రూపాయలు పెండింగ్లో ఉండడం వలన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాల విషయంలో ఏమాత్రం శ్రద్ధ వహించడం లేదని అన్నారు. విద్యారంగానికి ప్రాధాన్యతనిచ్చి అధిక నిధులు కేటాయించాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేసి విద్యార్థులని ఆదుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విద్య శాఖ మంత్రిని కేటాయించి విద్యారంగాన్ని అభివృద్ధి పరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చైతన్య,జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి, అశోక్, ఇసాక్, సతీష్, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జెండా ఆవిష్కరణ

- రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు
- బైక్ ర్యాలీ నిర్వహించిన బీజేపీ శ్రేణులు



**నర్సాపూర్, జూలై 18 (సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచందర్ రావు మొదటిసారి నర్సాపూర్ పట్టణ పర్యటన సందర్భంగా శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో రామచంద్రరావు తో పాటు పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ఎమ్మెల్సీ అంజిరెడ్డి కి గణ స్వాగతం పలుకుతూ బిజెపి శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు నర్సాపూర్ ప్రధాన కూడలి వద్ద రామచంద్రరావు కి క్రేన్ సహాయంతో భారీ గజమాల వేశారు అనంతరం బిజెపి పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్ , రఘువీరారెడ్డి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు శక్తి కేంద్రం ఇన్చార్యులు బూత్ అధ్యక్షులు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు...

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షునికి ఘన స్వాగతం



**కౌడిపల్లి జూలై 18 (సిరి న్యూస్) :** మండల కేంద్రమైన కౌడిపల్లిలో శుక్రవార మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులు రామచందర్ రావును కౌడిపల్లి జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు వెల్మకన్న మాజీ సర్పంచ్ ఖాజిపేట రాజేందర్ మండల అధ్యక్షుడు ఖాజిపేట రాకేష్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తో పాటు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ నాయకులు ఉన్నారు. , ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్య అశోక్, మండల ప్రధాన కార్యదర్శిలు లక్ష్మణ్, కుమార్, నీరూడి సాయి, కృష్ణ పటేల్, వనమాల రాజు, నర్సింలు, కిష్టయ్య, ప్రవీణ్, షాగ రాజు, హరీష్ గౌడ్, మహిపాల్, నాగభూషణం, శ్రీనివాస్, రవి, రాజు, కొండల్, జిల్లా నాయకులు,జిల్లా పదాధికారులు మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు శక్తి కేంద్రం ఇన్చార్యులు బూత్ అధ్యక్షులు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# నిరుద్యోగులకు ఉచిత ఫౌండేషన్ కోచింగ్

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 18 (సిరి న్యూస్):** వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, సంగారెడ్డి జిల్లాకు చెందిన అర్హులైన అభ్యర్థులకు గ్రూప్స్-(1,2,3,4), ఆర్ఆర్ బి, ఎస్ ఎస్ సి, బ్యాంకింగ్ రిక్రూట్మెంట్లకు ఉచిత ఫౌండేషన్ కోచింగ్ ప్రోగ్రాంను తేదీ 25 ఆగస్టు 2025 నుంచి 150 రోజుల పాటు నిర్వహించనున్నట్లు సంగారెడ్డి జిల్లా బిసి వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఆకారపు జగదీష్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు వెబ్సైట్ www.tgbcstudycircle.cgg.gov.in ద్వారా తేదీ 16 జూలై 2025 నుంచి 11 ఆగస్టు 2025 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి. అభ్యర్థులు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి తల్లిదండ్రుల వార్షికాదాయం గ్రామీణ ప్రాంతంలో రూ.1.50 లక్షలు,పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల లోపు కలిగి ఉండాలి. డిగ్రీ పరీక్షలో వచ్చిన మార్కులు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం అభ్యర్థుల ఎంపిక విధానం ఉంటుంది. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 1000 చొప్పున ఐదు నెలల పాటు స్టైఫండ్ మంజూరు చేస్తారు. మరిన్ని వివరాలకు 08455-277015, 9949592991 నెంబర్లను లేదా బిసి స్టడీ సర్కిల్ కార్యాలయం, వెలుగు ఆఫీస్ క్యాంపస్, బైపాస్ రోడ్, సంగారెడ్డి నందు ఆఫీస్ వేళలలో నేరుగా సంప్రదించవచ్చునని జిల్లా బిసి వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ

# బీజేపీ ర్యాలీలో.. మూర్ఛపోయిన కార్యకర్త

**నర్సాపూర్, జూలై 18 (సిరి న్యూస్) :** రామచంద్రరావు పర్యటనలో భాగంగా బిజెపి శ్రేణులు నర్సాపూర్ లో శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు నర్సాపూర్ ప్రధాన కూడలి వద్ద జండా ఆవిష్కరణ అనంతరం ఒక కార్యకర్త మూర్ఛపోయి పడిపోయారు పోలీసుల సహాయంతో ఆటోలో ఆసుపత్రికి తరలించారు ర్యాలీ అనంతరం కూడలి వద్ద ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులకు ఇబ్బంది పడ్డారు స్థానిక ప్రజలు కూడలి వద్ద సిగ్నల్ పనిచేయకపోవడం వలనే ట్రాఫిక్ జామ్ ఏర్పడిందని అందరూ నాయకులు వస్తారు. కానీ ట్రాఫిక్ సిగ్నల్ గురించి ఎవ్వరు పట్టించుకుంటలేరని కనీసం పట్టణ నాయకులకు తెలిసిన వాటిని బాగు చేద్దాం అని ఆలోచన కూడా లేకపోవడం నియోజకవర్గ దుస్థితి అర్థమవుతుందని స్థానికులు అనుకుంటున్నారు.

# శివమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం

- తాజా మాజీ జడ్పీటీసీ పబ్బా మహేష్ గుప్తా



**శివంపేట్, జూలై 18 (సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని చంది గ్రామంలో బంగారు గని శివమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆ విషయమును స్థానికులు శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా దృష్టికి గ్రామస్తులు తీసుకువెళ్లారు. తక్షణమే గ్రామస్తుల కోరిక మేరకు తన సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం స్థానికుల ద్వారా అందజేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఎల్లం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యనారాయణ యాదవ్, వెంకట్ రెడ్డి, శంకరయ్య సురేష్, మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.